విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న
మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు
బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో
ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను.
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి
అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

శనివారం, ఫిబ్రవరి 22 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 134

## ఎవరి పాలన ఏందో

# తేలుద్దాం

**- కెసిఆర్, మోడీ, నా పాలనపై చర్చచేద్దాం**
**- కెసిఆర్, కిషన్ రెడ్డిలకు సిఎం రేవంత్ బహిరంగ సవాల్**
**- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు**
**- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన**



**నారాయణపేట,ఫిబ్రవరి21:** పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్లు మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు.. మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాద్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు.

## మహిళలను కోటీశ్వరులను

# చేయడమే లక్ష్యం

**నియోజకవర్గానికో పెట్రోల్ బంక్ కేటాయిస్తా**
**ఏటా రెండు చీరలు పంపిణీ చేస్తాం**
**నారాయణపేట జిల్లా పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



**నారాయణపేట,ఫిబ్రవరి21:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా చెప్పారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్‌ను రేవంత్ ప్రారంభించారు. మహిళలో ముఖాముఖీ మాట్లాడిన రేవంత్.. కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్చుతామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తిలో 67 లక్షల మంది ఉన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. 1000 మెగా వాట్ల సోలార్ పవర్ ను మహిళా సంఘాలకు అప్పగించాం. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. శిల్పారామం పక్కనే పెద్ద వ్యాపార కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత ఎదగాలి. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలె. 1000 కోట్లతో మహిళా సమాఖ్య సభ్యులకు చీరలు ఇస్తాం. మహిళలు ఆత్మ గౌరవంతో బతకాలనే ఏడాదిలో రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. గత ప్రభుత్వం మామూలు చీరలు ఇచ్చేది..మేం నాణ్యమైన చీరలు ఇస్తాం అని రేవంత్ అన్నారు. రాష్ట్ర,కేంద్రం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు..మిగతా టైంలో అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక్కమహిళా సమాఖ్యకు పెట్రోల్ బంక్ ఇస్తాం అన్నారు. కోటి మంది మహిళలతో ఓఆర్ఆర్ దగ్గర భారీ ప్రదర్శన చేద్దాం రండి అని రేవంత్ పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రెండు చీరలు అందజేస్తామని ప్రకటించారు. నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను సీఎం ప్రారంభించారు.

## ఆ రెండు కేసులూ

# కొట్టేయండి

**- హైకోర్టులో కెటిఆర్ రెండు వేర్వేరు పిటిషన్లు**




**హైదరాబాద్,ఫిబ్రవరి21:** భారాస కార్యని ర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. బంజా రాహిల్స్, ముషీరాబాద్ పీఎ స్‌లలో నమోదైన కేసులు కొట్టేయాలని కోరారు. సీఎం రేవంత్‌ను అవమానించారం టూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో బంజా రాహిల్స్ లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రూ.2500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో బాణసంచా కాల్చినందుకు ముషీ రాబాద్ పీఎస్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు.

## కృష్ణా యాజమాన్య బోర్డు

# భేటీ వాయిదా

**ఏపి హాజరకాక పోవడంతో నిర్ణయం**



**హైదరాబాద్,ఫిబ్రవరి 21:** కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరు కాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు.

## రైతులకు అందుబాటులో

# ఎరువులు

**యూరియా సరఫరాకు కేంద్రానికి తుమ్మల లేఖ**
**అధికారులతో పరిస్థితులపై సమీక్ష**



**హైదరాబాద్,ఫిబ్రవరి21:** రైతులకు ఎరువుల కొరత రాకుండా అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏయే ఎరువుల ఎంతెత అవసరమో స్టాక్ పెట్టుకోవాలన్నారు. అరాష్ట్రంలో ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ సంచాలకులు మాట్లాడుతు, గత 5 సంవత్సరాల్లో అత్యధికంగా 2022-23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉన్నదని, దానిని ప్రామాణికంగా తీసుకొని, అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేటట్టు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి ఇప్పటిదాకా కేంద్రం నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రణాళికలు ఇవ్వగా, కేవలము 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కాబడినదని, ఇదే విషయాన్ని సీజన్ ఆరంభములో కూడా కేంద్రం ధృష్టికి తీసుకువెళ్లగా, మన రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పుడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం నుండి భరోసా వచ్చినప్పటికి కేవలం ఫిబ్రవరి మాసములోనే 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం జరిగిందని తెలిపారు.

## ఇప్పటికే వాటాకు మించి నీటిని వినియోగించిన ఎపి

**- ఇకముందు వాడకుండా నిలువరించండి**
**- కృష్ణా బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ**




**హైదరాబాద్,ఫిబ్రవరి21:** ఇప్పటికే వాటాకు మించి నీటిని ఉపయోగించుకున్న ఆంధ్రప్రదేశ్.. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీరు తీసుకోకుండా నిలువరించాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డును తెలంగాణ ప్రభుత్వం మరోమారు కోరింది. శుక్రవారం తలపెట్టిన బోర్డు ప్రత్యేక సమావేశం వాయిదా పడిన తరుణంలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, నాగార్జున సాగర్ చీఫ్ ఇంజినీర్ అజయ్ కుమార్.. జలసౌధలో కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రాహుల్ బొజ్జా.. బోర్డుకు లిఖితపూర్వకంగా లేఖ అందించారు. ఏపీ ఇప్పటికే వాటాకు మించి నీటిని వాడుకొందన్న తెలంగాణ అధికారులు.. ఇక నుంచి ఉమ్మడి జలాశయాల నుంచి ఏపీ నీటిని తీసుకోరాదని తెలిపారు.

## రుణమాఫీపై అందమైన

# కట్టుకథలు

**- ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు**
**- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్,ఫిబ్రవరి21:** అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్ రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు.

మీరిచ్చిన ఆరు గ్యారెం టీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు.

మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు.

## భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను

# కొట్టివేయాలి

**హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు**



**హైదరాబాద్,ఫిబ్రవరి21:** మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రాజలింగ మూర్తి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి కోర్టు విచారణకు స్వీకరించి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు.

## నీళ్లదోపిడీపై కేంద్రాన్ని, చంద్రబాబును

# నిలదీయండి

**కృష్ణాజలాల వివాదంపై బిఆర్ఎస్ నేతల విమర్శలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 21:** నీటి దోపిడీ బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేయడం మానేసి కేంద్రం, చంద్రబాబును ప్రశ్నించాలని కాంగ్రెస్‌పై బిఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పించారు. తెలంగాణకు ఏమైనా ద్రోహం జరిగిందంటే దానికి కాంగ్రెస్ పార్టీ, బీజేపీ,చంద్రబాబు నాయుడు, ఆయన శిష్యుడు రేవంత్ రెడ్డి బాధ్యులని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అవినీతి గురించి ప్రజలే మాట్లాడుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ దాచిపెట్టుకున్న కృష్ణా నీళ్లను ఏపీ ఎత్తుకెళ్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. ఏపీ నీటి దోపిడీతో తెలంగాణలో సాగు, తాగు నీళ్లకు కటకట ఏర్పడే పరిస్థితి ఉందని చెప్పారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. నీళ్లలో నిప్పులు పుట్టించి ఉద్యమం నడిపిన పార్టీ తమదన్నారు. తెలంగాణపై అన్ని విషయాల్లో పరిశోధించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. నీటి వాటాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస సోయి లేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిశోర్, బొల్ల మల్లయ్య యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా నీళ్ల దోపిడీ జరుగుతున్నదని, అడ్డుకోవాలని హరీశ్ రావు సలహా ఇచ్చారన్నారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల్లో వాటాకు మించి ఏపీ నీళ్లు తీసుకెళ్తున్నదని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ కింద సాగు, తాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మన హక్కుగా ఉన్న 123 టీఎంసీల గురించి మాట్లాడాలన్నారు.

## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన

**పవార్‌కు చేయి అందించి..మంచినీళ్లు ఇచ్చిన మోడీ**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి21:** దేశ రాజధాని దిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**వేములవాడ** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై 24 జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత రాజన్న సిరిసిల్లజిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి




క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 22 వేల 397 మంది, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 950 మంది ఓటర్లతో ఓటు హక్కు వినియోగించుకుకొనున్నారని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ




ఎన్నికలకు 28 పోలింగ్ కేంద్రాలు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు 13 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో రిజర్వ్ సహా మొత్తం 181 మంది సిబ్బందిని నియమించడం జరిగిందని, వీరికి అవసరమైన శిక్షణ అందించమని అన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, రెవెన్యూ డివిజన్ అధికారులు తహసిల్దార్లు వచ్చే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయించి అక్కడ అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా, వెబ్ టెస్టింగ్ ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు రాజేశ్వర్ రాధాబాయి డి ఆర్ డి ఓ శేషాద్రి జెడ్పి సీఈవో వినోద్ కుమార్ డి.డబ్ల్యు.ఓ లక్ష్మీరాజం సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధ పడుతున్న హెూం గార్డ్ రమేష్ కి అండగా నిలిచిన రాజన్న సిరిసిల్లజిల్లా పోలీసులు.

**వైద్య ఖర్చుల నిమిత్తం 1,00,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేషి బాసటగా నిలిచిన పోలీస్ అధికారులు, సిబ్బంది**



**వేములవాడ**
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోపెరలసిస్ తో బాధపడుతున్న హెూం గార్డ్ రమేష్ ని శుక్రవారంపరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం తోటి పోలీస్అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా 1,00,000/- రూపాయలు జమచేసి రమేష్ కి అందించడం జరిగింది.ఆపదలో ఉన్న సిబ్బందికి, తోటి పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించారు

## శివరాత్రి వేడుకలకు ముస్తాబవుతున్న వేములవాడ రాజన్న ఆలయం

**వేములవాడ**
మహాశివరాత్రి వేడుకలకు తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవాలయం ముస్తాబవుతుంది, ఈనెల 25, 26 27,మూడురోజుల పాటు జాతర మహెూత్సవాలు జరగనున్నాయని, ఆలయ కార్యనిర్వాణా అధికారి వినోద్ రెడ్డితెలిపారు. ప్రభుత్వం తరపున మంత్రు లు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. టీటీడీ తరపున పట్టు వస్త్రాలను టీటీడీ అధికారులు సమర్పించనున్నారు. పోలీసు లతో పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ సుమారు వెయ్యి బస్సులను ఏర్పాటు చేసింది. రాజన్న దర్శనానికి నాలుగున్నర లక్షల మంది వస్తారని అధికారుల అంచనా



వేశారుభక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని సొంత వాహనాలలో వచ్చేవారు తిప్పాపూర్ వద్ద వాహ నాలను పార్కింగ్ చేసుకోవాలని,తిప్పాపూర్ నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఆర్టీసీ అధికారులు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తున్నది.

# సదరం సర్టిఫికెట్లపై విచారణ సరే. అధికారులపై చర్యలేవి?

**-సదరం సర్టిఫికెట్ల అవకతవకల్లో ఫోర్త్ క్లాస్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్న అధికారులు**
**-తొలగించామని చెబుతూనే మెడికల్ కాలేజీలో అవకాశం**
**-సూత్రదారులైన అధికారులపై చర్యలు శూన్యం**
**-ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి:బ్రాహ్మణపల్లి యుగేందర్**

**కరీంనగర్, ఫిబ్రవరి 21** సదరం సర్టిఫికెట్ల అవకతవకలపై సంబంధించిన ప్రధాన సూత్రధారులైన అధికారులను సస్పెండ్ చేయాలని ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేంధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు తిక్కుంది మేము చేసే పనులకు ఏమాత్రం లెక్క లేదన్న చందంగా వ్యవహారం ఉందన్నారు. సదరం సర్టిఫికేట్లలో లక్షల రూపాయల కుంభకోణం జరిగిందని ఫోర్త్ క్లాస్ ఉద్యోగులనుండి అధికారుల వరకు విచారణ జరిపించాలని మొదటి నుండి ఏఐవైఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. అధికారు లందరూ లక్షల రూపాయలను



పప్పుబెల్లంలా పంచు కున్నారని, కంచే చేను మేసిందని ప్రశ్నించారు. పాత్రధారులు, సూత్రధారులు అందరూ ఆ శాఖలోనే ఉన్నారని ఆరోపించారు. ఒక డిపార్ట్మెంట్ వారు తప్పు చేస్తే వేరే డిపార్ట్మెంట్ అధి కారితో పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి స్తారని, కానీ దానికి విరుద్ధంగా ఈ విచారణ జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం సదరం క్యాంపు 200 మందికి మాత్రమే స్లాట్ బుకింగ్ విధానం ఉంటుందని, కానీ దానికి భిన్నంగా హుజురాబాద్ లో సదరం క్యాంపు ఆకస్మికంగా నిర్వహించడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అడిషనల్ డిఆర్డిఓ వెంకటేశ్వర్లు నేతృ త్వంలో జరిగిన విచారణ కమిటీ గత యేడాది జనవరి 2021 నుంచి 2022 ఫిబ్రవరి వరకు విచారణ జరిపి కలెక్టర్కు నివేదిక సమర్పించిందని, కానీ హుజురాబాద్లో జరిగిన సదరం సర్టిఫికెట్లపై విచారణ ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుప త్రిలో ఇద్దరు కంప్యూటర్ ఆపరేట్లు లక్షల రూపాయలు వసూలు చేశారని,వారితో పాటుగా సంబంధిత అధికారులు కూడా ఉన్నారని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వారి వెనుక ఉన్న సూత్రదారులను బయటకు లాగాలన్నారు. సదరం సర్టిఫికెట్ల లో లక్షల రూపాయలు చేతులు మారాయని కాని అధికారులు ఫోర్త్ క్లాస్ ఉద్యోగులను తొలగించి చేతులు దులుపుకున్నారన్నారు. సూత్రధారులను సస్పెండ్ చేసే వరకు వదలేది లేదని యుగేంధర్ హెచ్చారించారు.

## జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

**ప్రజలపై కక్ష్య సాధింపు చర్యలు మాను కోవాలిబిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు**

**వేములవాడ**
జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలపై కక్ష్య సాధింపు చర్యలు మానుకోవాలని వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు అన్నారు. శుక్రవారం వేములవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..జిల్లాలో జరుగుతున్న అన్ని రకాల చర్యలపై ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించాలి.ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తే ప్రజల వెంటే ఉంటాం.మంచి పనులు చేస్తే మా వంతు సహకారం అందిస్తాం, అంతేగానీ ఇష్టం వచ్చినట్లు చేస్తే ఊరుకునేది లేదు జిల్లా కలెక్టర్ తో పాటు మిగతా అధికారులందరూ ఎవరి కనుసన్నల్లో పని చేస్తున్నారో జిల్లా ప్రజలు గమనించాలి. జిల్లాకలెక్టర్ అనాలోచిత నిర్ణయం వల్ల మిల్క్ చిల్లింగ్ సెంటర్ మూసివేయడం రూ. 10లక్షల నష్టం వాటిల్లింది 1లక్ష మంది పాడి రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారు.పాడి రైతులకు జరిగిన




నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి.పాడి పరిశ్రమ, మిల్క్ కూలింగ్ సెంటర్ అనేది సహకార సంఘం అనేది ఏ ఒక్కరి ఆస్తి కాదు, అందరి ఉమ్మడి ఆస్తి అని గుర్తుంచుకోవాలి వేములవాడలో ఆస్పత్రి మూసివేత, పాలకేంద్రం మూసివేత, టీ స్టాల్ మూసివేత, ఆర్ఎంపీ క్లినిక్ పై దాడులు కక్ష్య పూరితంగా జరిగినట్లు స్పష్టమవుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో రుద్రంగి సెస్ డైరెక్టర్ ఆకుల గంగరాం,రామతీర్థపు రాజు,మాల్యాల దేవయ్య,నిమ్మశెట్టి విజయ్,కోండ కన కయ్య, సిరిగిరి రామచంద్రం,నరాల శేఖర్, ముద్రకోళ వెంకటేశం,వెంగళ శ్రీకాంత్ గౌడ్, తంపుల సుమన్,మంతెన సంతోష్,గోపు పర్శరాములు,పోతు ఆనీల్ ,పసుల ఆంజీ,మంతె సందీప్,ఉమర్,లింగం రాకేష్,అసద్పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**-ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**
**లిఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

**కరీంనగర్, ఫిబ్రవరి 21 :** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, పోలీస్ కమిషనర్లను, ఎస్పీలను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయితో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడుల నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. టీచర్స్,





గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవసరమైన మేర సౌకర్యాలు ఉండే విధంగా చూడాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు తనిఖీ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు. వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని,ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని



ఎంపిక చేసి శిక్షణ అందించామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలప్రక్రియలో 36 మంది మైక్రో అబ్జర్వర్లను, 144 మంది ప్రిసైడింగ్ అధికారులను, 373 మంది పోలింగ్ అధికారులను ఎన్నికల కోసం నియమించినట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 30 లోకేషన్లలో 103 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వీరందరికీ శిక్షణ ఇచ్చామని తెలిపారు. పోలింగ్ స్లిప్పుల ప్రక్రియ పూర్తి కావస్తోందని అన్నారు. పోలింగ్ మెటీరియల్ రవాణాకు రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్టు తెలిపారు. ఇందుకు అవసరం ఐన వాహనాలు సమాకుర్చుకోవడం జరిగిందని అన్నారు వివిధ జిల్లాల నుండి కరీంనగర్ రిసెప్షన్ సెంటర్ కు వచ్చే బ్యాలెట్ బాక్స్ లకు కరీంనగర్లో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రిసెప్షన్ కేంద్రాల వద్ద ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ స్థానాలకు వేరువేరుగా రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. బాలట్ బాక్స్ ల ఓవర్ ఆయిలింగ్ ప్రక్రియ పూర్తి ఐయ్యింది అని తెలిపారు. పొలిటికల్ పార్టీల సమావేశం ఇదివరకే నిర్వహించామని అన్నారు. పోలీస్ శాఖ సమన్వయంతో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు..


## అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ పేపర్ల పరిశీలన

**కరీంనగర్, ఫిబ్రవరి 21):** మెదక్ -నిజామాబాద్ - కరీంనగర్- ఆదిలాబాద్ పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల సమక్షంలో బ్యాలెట్ పేపర్ల పరిశీలన కార్యక్రమం కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బ్యాలెట్ పేపర్ పరిశీలనలో పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఏదైనా బ్యాలెట్ పేపర్లు రిమార్కులు ఉంటే నిర్ణీత ఫారం పూరించాలని, ఆ బ్యాలెట్ పేపర్ వరుస సంఖ్య నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ప్రతి బ్యాలెట్ పేపర్ను అభ్యర్థుల సమక్షంలో అధికారులు



క్షుణ్ణంగా పరిశీలించారు. బ్యాలెట్ పేపర్ల పై ఉన్న వరుస సంఖ్య, ఫోటోలు, అభ్యర్థుల పేర్లు తదితర వివరాలను సరిచూశారు. అభ్యర్థులు, అభ్యర్థుల తరపున వచ్చిన ఏజెంట్లు బ్యాలెట్ పేపర్ల తనిఖీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలైనా ఇస్తాం. సెల్ టవర్ పనులు నిలివెయ్యాలి.



**మెదక్ నర్స్ ఖేడ్ వద్ద స్థానికుల ఆందోళన ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు**

**మెదక్ టౌన్ ఫిబ్రవరి 21 మెదక్ టుడే న్యూస్ మెదక్ ప్రతినిధి** ప్రాణాలు అయ్యన్న ఇస్తామని సెల్ టవర్ ఆపివేస్తామని నర్సిఖేడ్ వసూలు తేల్చి చెప్పారు. ప్రజామోదానికి వ్యతిరేకంగా పనిచేయొద్దంటూ అధికారులకు వార్నింగ్ ఇచ్చరు. పనులు నిలిపివేయాలని ఆదేశించిన ఎంపీ రఘునందన్ రావు.ప్రాణాలైనా ఇస్తాం.. సెల్ టవర్ వేయనివ్వమని స్థానికులు మండి పడ్డారు.. ఏయిర్ టెల్ సంస్థ నిర్వాహకులు మెదక్ పట్టణంలోని నర్స్ ఖేడ్ కాలనీ లో ఇళ్ల మధ్య ఏర్పాటుచేస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్నారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బిష్మించు కూర్చున్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండేల నర్సింలు మాట్లాడుతూ సెల్ టవర్ విషయమై గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్నామన్నారు. అధికారులను కలిసి మా కాలనిలో సెల్ టవర్ నిర్మాణం చేయొద్దంటూ పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు.టవర్ వేస్తె దాని ద్వారా వచ్చే రెడీయేషన్ తో కాలనీ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకా శాలున్నా యన్నారు.కంపెనీ నిర్వాహకులు పోలీసులను పెట్టి మరీ సెల్ టవర్ ఏర్పాటు చేయించడం తగదన్నా రు. టవర్ ఏర్పాటు విషయమై స్థానికంగా ఉన్న ఎంపీ రఘునందన్ రావు దృష్టికి స్థాని కులు తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎంపీ ప్రజామోదానికి వ్యతిరేకంగా పనిచేయొద్దంటూ అధికారులకు వార్నింగ్ ఇచ్చారు.సెల్ టవర్ పనులు వెంటనే నిలిపివేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానికులు చింతల రమేష్, వనం యేసయ్య, కండేలా రాములు, గంగాధర్, గోపయ్య, పాప య్య, పోచయ్య, నాగరాజు, నవీన్, దాసు, సూరి, యేసు లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల సత్తా చాటుదాం

**పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి రేపు సిద్ధిపేట లోని శక్తి గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సభ హాజరుకానున్న మంత్రులు కొండ సురేఖ పొన్నం ప్రభాకర్దామోదర్ రాజనర్సింహ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అసెంబ్లీ కోఆర్డినేటర్ అద్దంకి దయాకర్ బిజెపి బీఆర్ఎస్ కుట్రలను తిప్పి కొడదాం కాంగ్రెస్ తోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తాడుసిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్దిపేట జిల్లా :**
మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రుల సత్తా చాటి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్ధిపేటలో మొట్టమొదటిసారిగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అట్టి ఆత్మీయ




సమ్మేళనానికి మంత్రులు కొండ సురేఖ పొన్నం ప్రభాకర్ దామోదర్ రాజనర్సింహ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తదితరులు హాజరవుతారని అన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సిద్ధిపేట పట్టణంలోని శక్తి గార్డెన్ లో సాయంత్రం 5 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధిని ప్రజలు చెప్తారని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు నిరుద్యోగులకు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని అన్నారు. నిరుద్యోగులకు 55 వేలకు పైగా ఉద్యోగాలు అందించామని అన్నారు. రేపు జరగనున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేసేందుకు పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు నిరుద్యోగులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గంప మహేందర్ గోపికృష్ణ జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ. వహీద్ ఖాన్. ఖలీముద్దీన్ రాషాద్. మెరుగు రాజు గయాజుద్దీన్. సంతోష. రజిని సన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

# తల్లి భాష అమృతం లాంటిది



### అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం లో డీఈఓ రాధా కిషన్

**పాపన్నపేట,ఫిబ్రవరి,21, మెదక్ టుడే న్యూస్:** తల్లి భాష అమృతం లాంటిదని, తల్లి భాషను మరవద్దని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన పాపన్న పేటలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పద్య పఠనం పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాతృభాష తల్లి ద్వారా వస్తుందని, ప్రతి విద్యార్థికి తల్లే మొదటి గురువని , ఆమె ద్వారా వినడం ,మాట్లాడడం నేర్చుకుంటాడని, ఇక గురువుద్వారా చదవడం, రాయడం నేర్చుకుంటాడని ఆయన వివరించారు.అందుకే ప్రతి ఒక్కరు ఎన్ని భాషలు నేర్చిన మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు, ఇటీవల కాలంలో తల్లిదండ్రులు ఇంగ్లీషు భాష పై మక్కువ పెంచుకోవడం మూలంగా తమ పిల్లలకు ఇంగ్లీషు రావాలని ఆశిస్తూ మాతృ భాషను పక్కకు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ అయినా హిందీ అయినా మాతృభాష తర్వాతే అని ఆయన పేర్కొన్నారు. అనంతరం పాపన్నపేట కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన పద్య పఠనం, ధారాళంగా చదవడం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ఆయన చేతుల మీదుగా అందించారు. ధారాళంగా చదవడంలో చీకోడ్ పాఠశాల చెందిన మోక్షిత, నార్సింగి పాఠశాలకు చెందిన పావని ప్రతిభ కనపరచగా, పద్య పఠనం పోటీలలో అరికెలకు చెందిన భావన, రాకేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరికి జిల్లా




విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ సుదర్శన మూర్తి, మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, తెలుగు ఉపాధ్యాయులు అంజా గౌడ్, మంగ నర్సింలు,భట్టు నాగరాజు, తో పాటు ఉపాధ్యాయులు అంజనా చారి, శ్రావణి,అశ్విని, వినీత , బాబు, శరణ్య తోపాటు పాపన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ కి అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు

**-సమ్మిళిత అభివృద్ధి.. పెట్టుబడుల సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన**
**-12 లక్షల వరకు పన్ను మినహాయింపు కోట్లాదిమందికి ఊరటనిచ్చే విషయం**
**-ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి**

**కరీంనగర్, ఫిబ్రవరి 21 :** 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారతదేశం) లక్ష్యానికి అనుగుణంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని , దేశ స్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, త్వరిత, సమ్మిళిత, అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అద్భుతమైన బడ్జెట్ రూపొందించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందరేశ్వరి అన్నారు. 2025- 2026 కేంద్ర బడ్జెట్ పై శుక్రవారం కరీంనగర్లోని వైశ్య భవన్లో మేధావులతో సదస్సుకు పురందరేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు కరీంనగర్లోని శ్వేతా హెూటల్లో బడ్జెట్ కేటాయింపుల అంశంపై మీడియాతో ఆమె మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులపై తగిన అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలుజరుగుతున్నాయన్నారు. ప్రధానంగా బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కేటాయింపులు ఉన్నాయన్నారు. రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ ల కు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రక్షణ రంగానికి 6 లక్షల 80 వేల కోట్లు, హెూం మంత్రిత్వ శాఖకు రెండు లక్షల 33 వేల కోట్లు, వ్యవసాయ రంగానికి రెండు లక్షల 75 వేల కోట్లు, వైద్యానికి 96 వేల కోట్లు, విద్యకు 50 వేల కోట్లు ఇలా ప్రతి ఒక్క ప్రధాన రంగానికి అద్భుతమైన కేటాయింపులు ఈ బడ్జెట్ లో జరిగాయన్నారు. ముఖ్యంగా 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేదనే ప్రకటన కోట్లాదిమంది కి సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గరీబి హటావో నినాదంతో దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ పేదరికాన్ని నిర్మూలించలేకపోయిందన్నారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వ పాలనలో సాధించిన అభివృద్ధి,



సంస్కరణలతో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు సాధించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఉచిత రేషన్ బియ్యం, గ్రామీణ ఉపాధి హామీ పనులు నిధులతో డంపు యార్డ్ నిర్మాణాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, స్వచ్ఛభారత్ ద్వారా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, ప్రతి గ్రామంలో వీధి దీపాలు, పంట నష్ట పరిహారం కింద పసల్ బీమా యోజన, మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు , ప్రధానమంత్రి మాతృ వందన యువజన ద్వారా గర్భిణీ స్త్రీలకు సహాయం, దేశంలోని ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ను కల్పించాలనేఉద్దేశంతో జన్ ధన్ యోజన ( జీరో అకౌంట్స్) తీసుకువచ్చి , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన స్కీంలను అమలు చేస్తూ, నేరుగా ప్రతి సంక్షేమ ఫల మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అలాగే ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్ సమ్మన్ నిధి యోజన, పీఎం కిసాన్ మన్ ధన్ యోజన బ్యాంకు ద్వారా 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు పింఛన్ పొందే పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సంసద్ ఆదర్శ గ్రామ యోజన, రాష్ట్రీయ గ్రామీణ అజీవక మిషిన్, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా నిరుద్యోగులకు స్కిల్స్ కొరకు దేశవ్యాప్తంగా ఉచిత ట్రైనింగ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరి ఇంటి కల నెరవేర్చడం, ప్రధానమంత్రి ముద్ర యోజన ( చిన్న వ్యాపారుల రుణం కోసం), అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంతో 18 కులాలు 14 చేతివృత్తుల వారికి లబ్ధి చేకూర్చే ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. అలాగే స్టార్టప్, (మేకింగ్ ఇండియా ప్రోగ్రాం ) ద్వారా అంకుర పరిశ్రమలు, సర్వీస్ రంగాలకు తగిన ప్రోత్సాహం, నేషనల్ లవ్లీ స్టాక్ మిషన్ , నాన్ అగ్రికల్చర్ (డైరీ, కోళ్ల, ఫిష్ యూనిట్లకు 50 లక్షల సబ్సిడీ తో) కార్యక్రమాలు, రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా స్వదేశీ ఆవుల రక్షణ, జాతుల అభివృద్ధి కొరకు, పాల ఉత్పత్తుల పెంపుదల కొరకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తుంది అన్నారు. లేబర్ ఇన్సూరెన్స్, ఈ శ్రమ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఆయుష్మాన్ భారత్ లాంటి స్కీంలతో ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేసిందన్నారు. అలాగే రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, బలహీన వర్గాలు, దళిత, గిరిజన, మైనార్టీ, నిరుద్యోగుల సంక్షేమం, అభివృద్ధికోసం అనేక పథకాలను తీసుకువచ్చి , వారందరికీ చేయూతనిస్తోందన్నారు. పదేళ్ల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రస్తుతం బడ్జెట్లో మరిన్ని కొత్త పథకాలను ప్రకటించిందన్నారు పసల్ బీమా యోజన,పప్పు ధాన్యాల ఉత్పత్తికి, పండ్లు కూరగాయల ఉత్పత్తికి పీఎం దన్ దాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణం తగ్గ వ్యాధులకు సంబంధించిన మెడ సిన్ పై కష్టం డ్యూటీ మినహాయించడం, ప్రభు త్వాసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం, క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చావుకోగా లభించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. అలాగే గ్రామీణ సంపదను సృష్టి ంచడం కోసం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరు గుపరచడానికి, మహిళల అభివృద్ధి కోసం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించారని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాలను సం తృప్తిపరిచే విధంగా బడ్జెట్ ఉందన్నారు. కానీ తల పేరుతో ప్రజ లను మాయం చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటా యింపులు మింగుడు పడడం లేద న్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతిపక్షాలకు, కొన్ని వర్గాలకు భయం కలి గించిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపా ధ్యక్షులు, వికసిత్ భారత్ బడ్జెట్ ప్రోగ్రాం స్టేట్ గంగిడి మనో హర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, జిల్లా అధ్య క్షులు గం గాడి.కృష్ణారెడ్డి, తాజా మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చౌడాలమ్మ జాతర



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఇల్లంతకుంట, ఫిబ్రవరి 21 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం సోమవారం పేట గ్రామములో వెలసిన చౌడాలమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం అంగరంగ వైభవంగా సాగుతున్న చౌడాలమ్మ జాతరలో మాజీ మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. ఆయన వెంట రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు, రాజిరెడ్డి, బుర్ర బాలకిషన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ వీసా పై ఖతర్ కి పంపిస్తానని
# డబ్బులు తీసుకుని మోసం చేసిన వ్యక్తి రిమాండ్..



**వేములవాడ** వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రా జుపల్లికి చెందినటువంటి పొన్నాల కనుకయ్య మరి యు మొగిలి రామస్వామి అను వ్యక్తులను ఖతార్ దేశానికి వర్క్ వీసా మీద పంపిస్తానని హుమాయున్ నగర్ హైదరాబాద్ కి చెందిన షేక్ షాజహాన్ బేగం ఏ షేక్ ఫాతిమా అను నామె మాయ మాటలు చెప్పి వారిని నమ్మించి ఒక్కొక్కరివద్ద వద్ద 1,15,000/- రూపాయలు తీసుకుని వారిని వర్క్ వీసా పై పంపించకుండా మరియు వారి డబ్బులు కూడా తిరిగి ఇవ్వ కుండా మోసం చేసిది. ఈమె ఇలాగే వేము లవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిని మరి కొం తమందిని కూడా ఇలాగే మోసం చేసిందని తెలి సింది. బాధితుల నుండి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇంకా ఎవరైనా ఈమె ద్వారా మోస పోయి నటువంటి బాధితులు ఉంటే వేము లవాడ టౌన్ పోలీస్ వారిని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి వీరప్రసాద్ తెలిపారు.

# వేములవాడ క్షేత్రం భక్తజన సంద్రం



**వేములవాడ.** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి శుక్రవా రం జన సంద్రమైంది. ఉదయం నాలుగు గం టల నుంచి పవిత్రమైన ధర్మగుండంలో స్నానా లు ఆచరించి స్వామివారికి ప్రీతికరమైన కోడి మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేక క్యూ లైన్ ద్వారా దర్శిం చుకున్నారు. కళ్యాణకట్ట కట్టను స్వామివారికి కళ్యాణ మృక్కును చెల్లించుకున్నారుమరియు మహిళలు బాలత్రిపుర సుందరీ దేవి వద్ద కుం కుమ పూజలను నిర్వహించారు. భక్తులకు ఎలా ంటి ఇబ్బంది కలగకుండా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. స్వామి వారిని 40 వేల ఒక వంద 27మంది భక్తులు దర్శించుకున్నారని ఆలయ కార్యని ర్వాహ ణాధికారి వినోద్ రెడ్డి తెలిపారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఏఎస్పీకి మహాశివరాత్రి
# ఆహ్వాన పత్రిక అందజేసిన రాజన్న ఆలయ ఈఓ వినోద్

**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ లకు రాజన్న ప్రసాదం, ఆశీర్వచనం అందజేసిన అర్చకులు**







**వేములవాడ** తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రసిద్ధ పుణ్య క్షేత్రం అయిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 27 వరకు ఎంతో వైభవోపేతంగా నిర్వహించే మహాశివరాత్రి జాతర వేడుకలకు రావా ల్సిందిగా కోరుతూ శుక్రవారం ఆలయ ఈఓ కె.వినోద్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఐఏ ఎస్ మరియు ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ల తోపా టుగా సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్ర య్య, మరియు వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ లను కలసి మహా శివ రాత్రిఆహ్వాన పత్రికను శుక్రవారం అందజేశారు

## దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్ కు భవిత
# కేంద్రాలు తోడ్పాటును ఇస్తున్నాయి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 21.** కొత్తగూడెం జిల్లానందు కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత ) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు.అన్ని రకాల వైకల్యాల గల పిల లకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వ హిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యు కేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివ రించారు.భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మా ణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడా లని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్భంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు.ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మం చానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడ వగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఐటిఐ చదు వుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవ సరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు

# అక్రమ బెల్ట్ షాపులపై నిరసన ర్యాలీ

**కలెక్టర్ స్పందించాలని ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ డిమాండ్..?**
**మండల అధ్యక్షుడు బొక్క వినేష్ మాదిగ తెల్లం సమ్మక్క పాల్గొన్నారు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 21.** భద్రాచలం దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం లో మద్యం బెల్ట్ షాప్ ల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల అధ్యక్షుడు బొక్క వినేష్ మాదిగ అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు చర్ల రోడ్డు నందు గాయత్రి గుడికి ఎదురుగా మద్యం షాపులు విక్రయిస్తున్నారని దానివలన అక్కడ భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని వారు పేర్కొన్నారు అదేవిధంగా హైవే రోడ్డు కావడం వలన రోడ్డు ఇరు ప్రక్కల మద్యం షాపులు ఏర్పాటు చేసి సెట్టింగులు పెట్టి మద్యం అమ్మడం వలన తాగిన యువకులు రోడ్డు ఇరువైపులా తూలుతూ నడుస్తున్నారని రోడ్డు ఆనుకొని టూ వీలర్స్ పార్కింగ్ చేస్తున్నారని దానివలన విపరీతమైన యాక్సిడెంట్లు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తపరిచారు మహిళలు నడిచేందుకు ఇబ్బందిగా ఉందని అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని వారు పేర్కొన్నారు. భద్రాచలం ప్రతి కాలనీలో విపరీతమైన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకుని మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని వారన్నారు. మద్యం టెండర్లు పాడిన గిరిజనులు వ్యాపారం చేయట్లేదని అగ్రవర్ణాల వ్యాపారస్తులు బినామీలుగా ఉండి మద్యం సిండికేట్ ఏర్పాటుచేసి మాఫియా ముఠా కట్టి మద్యం దందా నడిపిస్తున్నారని వారు తెలిపారు. భద్రాచలాన్ని అపవిత్రం చేస్తున్నారని అలాగే ప్రభుత్వ నిబంధనలు పాటించట్లేదని ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘించి చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ కి మెమోరాండం కూడా అందించామని అయినా సరే స్పందించట్లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పిసాచట్టాన్ని అతిక్రమించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనుకు శ్రీనివాస్ తిప్పనపల్లి సమత బొక్క పున్నయ్య పింగిలి కృష్ణ కారుమంచి సతీష్ బొక్క రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రిజిల్లా కేంద్రం చుంచుపల్లి మండలం, 3 ఇంక్లైన్ గ్రామంలో

**ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వ్రెస్లింగ్ చాంపియన్ షిప్ క్రీడ పోటీల ఫైనల్స్ విజేతలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము.చౌదరి చేతుల మీదుగా ట్రోఫీ అందచేశారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 21.** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 15 పాఠశాలల నుండి 120 విద్యార్థులు పాల్గొన్నారు. శరీర బరువులు కొలమానంగా విభాగాల వారీగా పోటీలను నిర్వహించారుతూము.చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో, చదువుకునే వయస్సులోనే, విద్యార్థులు చదువుతూ తమ క్రీడ నైపుణ్యాలను వెలికితీసే కార్యక్రమాలు మరిన్ని జరగాలని విద్యార్థులు ఒత్తిడి లేకుండా మానసికంగ, శారీరకంగా, దృఢంగా ఉండదానికి ఈ పోటీలు దోహదపడతాయని కోరారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, గాంధీ, కుమార్, భరత్, కాంగ్రెస్ కార్యకర్తలు కోమర్య, ఇంద్ర, భారత్, తదితరులు పాల్గొన్నారు

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..